# ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలడం నేరమా..?

- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 10 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# చివరి గింజ వరకు కొంటాం...!

- మద్దతు ధర ఇస్తాం... రైతులు అధైర్య పడొద్దు
- డిసెంబర్ పూర్తి లోగా పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ
- తెలంగాణ మంత్రి పొంగులేటి



కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి



పొంగులేటి మాట్లాడుతూ.... వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల మిగతా 2లో..

## బాధలు మావి... వసూళ్లు వాళ్ళవి



- చందా పేరుతో పదిలక్షల వసూళ్లు
- డబ్బులు అడిగినందుకు గెంటివేత
- పోలీసులను ఆశ్రయించిన దక్కని ఫలితం
- విలేకరుల సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు

3

## చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్ద విడివిడిగా అందించాలి
- ప్రణాళిక ప్రకారం పనిచేస్తే మెరుగైన పారిశుధ్య నిర్వహణ
- ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేలా పటిష్ట చర్యలు
- ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలి
- పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2



## లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాల ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- అదే పాఠశాలకు చెందిన విద్యార్థితో రహస్యంగా మాట్లాడిందని మందలించిన పాఠశాల యాజమాన్యం
- విద్యార్థి విద్యార్థినినీ తల్లిదండ్రులకు అప్పగించి బయటకు పంపిన పాఠశాల యాజమాన్యం

2

## ఖమ్మంలో గర్జించిన బీఆర్ఎస్..

- రేవంత్ వ్యాఖ్యలపై పెను దుమారం...
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సారధ్యంలో

పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన..

4





## ఖమ్మం జిల్లాలో తొలిసారిగా... "ఇండియన్ మాల లాయర్ల అసోసియేషన్" ఆవిర్భావం

2

# చివరి గింజ వరకు కొంటాం...!

(మొదటిపేజీ తరువాయి..)

పట్ల ఎలా వ్యవహరించాయో అందరికీ తెలుసన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహి ళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నా రు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగా లను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహిం చామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించే లా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్‌లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగారు. శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతాలలో చెత్త సేకరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారి పనులలో నిమగ్నమైన మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ ముచ్చటించారు. పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరవుతున్నారా, ఎంతమంది సిబ్బంది గైర్హాజరయ్యారు వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. మురికి కాల్వలు శుభ్రం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందిస్తామని, పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



నగర కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికుల నుంచి, పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకా రం పని చేస్తేనే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు. నగర కార్పొరేషన్ లో కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, పారిశుద్ధ్య సిబ్బంది హాజరు పక్కగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కూడలిలో కొన్ని ప్రదేశాలలో ప్రజలు చెత్త బయట వేస్తున్నారని, అలాంటి ప్రదేశంలో చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, చెత్త వేయడం వల్ల దోమలు, కోతులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ ఖాళీ ప్లాట్ లను యజమానులు శుభ్రం చేయకుంటే వెంటనే ప్రభుత్వ స్థలంగా బోర్డు లు పెట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన చేపడుతున్నట్లు, మా దగ్గర అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, పిల్లలకు అవసరమైన వసతులు సమకూర్చామని తెలిపారు. ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు కల్పిస్తున్నామని, మందులు ఉచితంగా అందిస్తున్నామని, మందుల లభ్యత స్టాక్ వివరాలు బోర్డులో తెలిసే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్య, వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటుకు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ రంగంలో లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాల ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- అదే పాఠశాలకు చెందిన విద్యార్థితో రహస్యంగా మాట్లాడిందని మందలించిన పాఠశాల యాజమాన్యం
- విద్యార్థి విద్యార్థినినీ తల్లిదండ్రులకు అప్పగించి బయటకు పంపిన పాఠశాల యాజమాన్యం

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 9 :** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నంకి పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఈకలవ్య పాఠశాలలో దుమ్ముగూడెం మండలం దెబ్బనూతల గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థితో విద్యార్థిని రహస్యంగా మాట్లాడుతుందని పాఠశాల యజమాన్యం అబ్బాయి అమ్మాయి తల్లిదండ్రులను శనివారం పాఠశాలకు పిలిపించి తల్లిదండ్రుల ముందే మందలించి కౌన్సిలింగ్ ఇచ్చారు . ఈ సందర్భంగా ఆ అమ్మాయి తనకేమీ సంబంధం లేదని నేను మరో అమ్మాయికి తోడుగానే వెళ్లి అబ్బాయితో మాట్లాడానని అంతే తప్ప నాకు అబ్బాయికి ఏ సంబంధం లేదని వారి ముందు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విద్యార్థినినీ తోడు తీసుకువెళ్లిన మరో విద్యార్థినిని స్పోర్ట్స్ లో పాల్గొనడానికి ఇతర ప్రాంతానికి వెళ్లడంతో ఆమె వచ్చాక నిజా నిజాలు మరోసారి విచారించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు చెప్పి విద్యార్థిని విద్యార్థినినీ వెంటనే పాఠశాల నుంచి తీసుకువెళ్లి పోవాలని పాఠశాల యజమాను తల్లిదండ్రులకు తెలిపారు. ఈ ఒక్కసారికి వారిని క్షమించి పాఠశాలలోనే ఉంచాలని తల్లిదండ్రులు వారిని వేడుకున్నట్లు తెలిసింది. కాగా పాఠశాల యజమాన్యం దీనికి సశే మీరా అని ఒప్పుకోకపోవడంతో చేసేదిలేక విద్యార్థిని విద్యార్థినిలను వారి వారి తల్లిదండ్రులు తమ ఇళ్లకు తీసుకొని వెళ్లారు. ఈ క్రమంలో నా తప్పేమీ లేకపోయినా నన్ను దోషిగా చూసి ఇంటికి పంపించి వేయడంతో మనస్థాపన చెందిన ఆ అమ్మాయి ఇంట్లో ఉంచిన నామిని గోల్డ్ గడ్డి మందును సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా కుటుంబీకులు గమనించి హుటా హుటిన భద్రాచలం హాస్పటల్ తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

## నీలాద్రీశ్వర ఆలయంలో మంత్రి శీనన్న పూజలు



**పెనుబల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి** మండలంలోని నీలాద్రి గ్రామంలోని శ్రీ నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ , గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రిని సత్కరించారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ తదితరులు ఉన్నారు.

### ఖమ్మం జిల్లాలో తొలిసారిగా...

# "ఇండియన్ మాల లాయర్ల అసోసియేషన్" ఆవిర్భావం





**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి** ఖమ్మంలో "మాల అడ్వకేట్స్"తో శనివారం తల్లంపాడు గ్రామంలో జరిగిన సమావేశంలో "ఇండియన్ మాల లాయర్ల అసోసియేషన్" కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఐఎంఎల్ఏ కి అధ్యక్షులు గా రెంటాల ఆనంద్, ఉపాధ్యక్షులు గా పి. బాలకృష్ణ (ఇల్లందు బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు) ప్రధాన కార్యదర్శిగా మద్రి ప్రకాష్, సహాయ కార్యదర్శిగా పప్పుల రత్నాకర్, కొశాధికారిగా కొనకంచి శ్రీ చరణ్ లను ఎన్నుకోగా గౌరవ సలహా దారులుగా పల్లా రాజశేఖర్, పి ఏ జె శేఖర్ రాజు, క్రిస్టోఫర్ మోజెస్ కార్యనిర్వాహక సభ్యులుగా గోరింట్ల శాంతారావు, పిడతల రామ్మూర్తి, గుడిసె అనిల్ లను ఎన్నుకోగా గౌరవ సలహా దారులు మరియు అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ న్యాయవాదుల వృత్తిలో "మాల"



న్యాయవాధులందరు ఐక్యంగా ఉంటూ మనమొచ్చిన సమాజానికి సపోర్టుగా నిలిచి చేయూత నిస్తూ,రాష్ట్ర దేశాభివృద్ధిలో డా బి ఆర్ అంబేద్కర్ గారు చూపిన బాటలో పయనిస్తూ ఆదర్శ గా ఐక్యంగా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంది మాల లాయర్లు హాజరైనారు.

# బాధలు మావి... వసూళ్లు వాళ్ళవి

- చందా పేరుతో పదిలక్షల వసూళ్లు
- డబ్బులు అడిగినందుకు గెంటివేత
- పోలీసులను ఆశ్రయించిన దక్కని ఫలితం
- విలేకరుల సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కరెంటు షాక్ తో 70శాతం కాలిపోయిన శరీరంతో ఉన్న కొడుకునుకాపాడుకునేందుకు కన్నీరు మున్నీరవుతూ తల్లిదండ్రులు హుటా హుటిన ఖమ్మం, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం, కొడుకు ప్రాణాలు కాపాడు కోవడం కోసం హైదరాబాదు వెళ్లి రెండు మూడు నెలలుగా ఉన్నదంతా ఖర్చు పెట్టుకుంటూ కొడుకు ప్రాణాలు దక్కించు కునేందుకు చేస్తున్న ప్రయత్నం ఒకటైతే.. చందాల పేరుతో వాళ్ళ కొడుకు ఫోటో పెట్టి కొందరు పది లక్షల వరకు వసూళ్ళు చేసుకున్న వైనం మరొకటి. ఆ విషయం తెలిసి అడిగినందుకు.. దిక్కున కాడ చెప్పుకో పో అని కిరాయికి ఉన్న ఇంటిలో నుండి గెంటి వేశారని పెంతల శోభ ఆవేదన వ్యక్తం చేసింది. ఖమ్మం ప్రెస్క్లబ్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14 లో శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలిసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నా రు. ఈ క్రమంలో జూలై 4న డాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భారత్ (9) కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70శాతం శరీరం కాలిపోయింది. విగత జీవిగా పడిఉన్న తమ కుమారున్ని చూసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రాణం దక్కింది కానీ సగం కాలిపోయిన ఎడమ కాలు తీసేసారని, కుడికాలుకు కూడా శస్త్ర చికిత్స చేస్తే నడవలేని స్థితిలో ఉన్న కొడుకును అంటిపెట్టుకొని ఉంటూ సొంత ఊరు సత్యనారాయణపురం నుండి డబ్బులు కూడపెట్టుకుంటూ వైద్యం కోసం మా బాధలు మేము పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. కరెంట్ షాక్ విషయమై శ్రీ సాయిగణేష్ నగర్ లో కిరాయి కుంటున్న ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్ లు మా బాబు ఫోటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించింది. దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పోలీస్ కేసు ఎందుకు పెట్టావని..? మిగతా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించింది. అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయింది. జిల్లా అధికారులు స్పందించి, విచారణ చేసి బాబు ఫోటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని, బంగారం, నగదు, ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకొంది. ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు, కొడుకు భరత్ లు ఉన్నారు.

## రాణి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్ లో నూతనంగా నిర్మించిన "రాణి సెలబ్రేషన్స్ ఏసీ ఫంక్షన్ హాల్"ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ యజమాని తోట గణేష్ , సుజలా రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మంత్రి పొంగులేటిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారె ఆదినారాయణ , రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలడం నేరమా..?

- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**

ఎడ్ల బండ్ల ద్వారా మధిర ప్రాంతం లో జరిగే ఇసుక తోలకాలను అధికారులు అడ్డుకోవడం సరైంది కాదని మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శనివారం నాడు మధిర పట్టణం లో ఇసుక తోలుతున్న ఎడ్ల బండ్లను అధికారులు అడ్డుకోగా విషయం తెలుసుకున్న లింగాల కమల్ రాజు గారు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలే వారికి మద్దతుగా నిలిచారు ఎమ్మార్వో కార్యాలయానికి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లి మండల తహసీల్దార్ తో అలానే సీఐ గారితో మాట్లడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తొలకాలకు ఉమ్మడి రాష్ట్రం లోనే అనుమతి ఇస్తూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చిన జీఓ విషయాన్ని గుర్తు చేస్తూ ఆ జీఓ కాపీలను అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అవసరాలకు ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక



తోలడం నేరమా అని ప్రశ్నించారు. ఎడ్ల బండ్ల ద్వారా స్థానిక అవసరాలకు వినియోగదారులకు అందిస్తూ ఎంతో మంది





అ వృత్తిపై ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తొలకాలు జరుగుతున్నాయి అని ఇప్పుడు అడ్డుకోవడం వల్ల ఎడ్ల బండ్ల తో ఇసుక తొలి కుటుంబ అవసరాలను తీర్చుకునే వారితో పాటుగా చిన్న, చిన్న నిర్మాణాలు చేసుకునే వారు నష్టపోతారని తెలిపారు తక్షణమే ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలకాలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట మధిర సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల, పట్టణ పార్టీ కార్యదర్శులు అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, ఇక్బాల్, నాయకులు ఆళ్ల నాగబాబు, జెవి రెడ్డి, కపిలవాయి జగన్మోహనరావు, జగన్నాథ చారి, పరిషా శ్రీనివాసరావు, చిదిరాల రాంబాబు సహ పలువురు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో లంబాడి మిత్రులారా జాగ్రత్త...

- అప్లికేషన్ ఫారం నింపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి
- టీజీ బీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ నాయక్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈనెల 6వ తారీకు నుండి 26వ తారీకు వరకు జరుగుతున్న ఇంటింటి సమగ్ర సర్వేలో గోర్ బంజారా లంబాడి తండా పెద్దలు, అన్నదమ్ములు, అక్క చెల్లెలు మీరు సమగ్ర సర్వే అప్లికేషన్ ఫారం నింపేటప్పుడు షెడ్యూల్ ట్రైబ్స్ కు సంబంధించిన ఆరవ (6) కాలంలో సామాజిక వర్గం ఎస్టి కోడు 02, ఏడవ (7) కాలంలో కులము లంబాడి కోడు 028, పదవ (10) కాలంలో మాతృభాష లంబాడి గోర్ బోలి కోడు 4 ఇవి లంబాడీలకు సంబంధి ంచినవి కావున వీటిని గమనించి నింపి ఇంటి యజమాను లు సంతకం పెట్టాలి . మనం అలా చేయకపోవడం వల్ల వచ్చిన సర్వే అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన వాళ్ళమవుతావని దానివల్ల మన గోర్ లంబాడి ప్రజలు నష్టపోతారని అన్నారు . దీని వలన మన జాతి జాతీయ సంపదలో మన వాటాను రాబోయే తరానికి అందించిన వాళ్లమవుతామని ఈ సందర్భంగా టీజీ బీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహాసభకు సిద్ధమైన కారేపల్లి

- అతిధితులను స్వాగతిస్తున్న ఎర్ర తోరణాలు
- నేడు సీపీఐప(ఎం) మండల మహాసభ
- మహాసభలో ప్రజాపోరాటల రూపకల్పన - సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

సీపీఐ(ఎం) సింగరేణి మండల 9వ మహాసభకు కారేపల్లి ముస్తాబైంది. ఆదివారం జరగనున్న మహాసభలు మండల కేంద్రంలోని జరుగుతుండటంతో కార్యకర్తలు నాయకులు కారేపల్లిలో ఎర్రతోరణాలు, ఎర్రజెండాలతో అలంకరణ చేశారు. డివైడర్ల వెంట



ఎర్రతోరణాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. మహాసభలను దమ్మాలపాటి వెంకటేశ్వర్లునగర్‌లో భూక్య జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు దానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. ఈ మహాసభలలో నిర్మాణాత్మక చర్చలు ఉంటాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వాటితో ప్రజలు పడుతున్న బాధలను చర్చించి ప్రజాపోరాటాల రూపకల్పన జరుగుతుందన్నారు. పాలకులు మారుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వానికి ఏడాది గడువు ముగుస్తుందని, ఇక ప్రజల సమస్యలపై పోరాటాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ విధానాలు సమాజంలో అంతరాలను పెంచుతుందన్నారు. పాలకుల తీరుపై మహాసభలో ముఖ్యఅతిధులు దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు తలారి దేవప్రకాష్ దాసరి మల్లయ్య బానోత్ బన్సీలాల్ మురళి రణధీర్ కృష్ణ చందర్ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే అధికారులకు సహకరించాలి..

- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే, కులగణన సర్వేలకు అధికారులకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సర్వేను కొత్వాల ప్రారంభించారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ 1 వ వార్డు గడియకట్ట లోని కొత్వాల స్వగృహంలో సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, కులం, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేకి కుటుంబ సమగ్ర సర్వేను అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం, వార్డు, గ్రామం, నియోజకవర్గం, జిల్లా సమగ్ర సర్వే ద్వారా ప్రజలకు ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలో ప్రభుత్వానికి నివేదిక వస్తుందన్నారు. ఇంటింటి సర్వేకి అధికారులకు, ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని, తద్వారా ప్రభుత్వం ఆశయం నెరవేరుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వివేక్, మున్సిపల్ కమీషనర్ సుజాత, మేనేజర్ సత్యనారాయణ, రాంబాబు, వార్డు సూపర్ వైజర్ రవి ప్రసాద్, ఎన్యూమరేటర్ల యాటా అరుణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, దానయ్యలి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో గర్జించిన బీఆర్ఎస్..

- రేవంత్ వ్యాఖ్యలపై పెను దుమారం...
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సారధ్యంలో
- పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన..





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన అనైతికమైన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అతనిపై తక్షణమే కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్ఏ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా ముఖ్య నాయకులు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ పై చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజల ఆలోచనలను ఏం మార్చడం కోసం అనైతిక వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుంది. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుంటూ, క్షమాపణలు చెప్పకపోతే తగిన గుణపాఠం చెప్పక తప్పదు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసి వారి చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని హితవు పలికారు. అధికారం ఉంది కదా అని విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బిజెపికి రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలిపిన శు భాకాంక్షలు తోనే తేలిపోయిందని , రేవంత్ రెడ్డికి కనీసం కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ పెద్దలు ఏ ఒక్కరు శుభాకాంక్షలు తెలుపుకపోవడం ఆ పార్టీలో రేవంత్ రెడ్డికి ఉన్న గౌరవాన్ని తెలిపాయని, ఇకనైనా తీరును మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బి.ఆర్.ఎస్ పార్టీ మండల ఆధ్యక్షులు బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా శ్రీనివాసరావు, బంక మల్లయ్య, ముత్యాల వెంకటప్పారావు, పగడాల నరేందర్, డేరంగుల బ్రహ్మం, కోటి అనంత రాములు, సద్దాం షేక్, బొడ్డు గ్లోరీ, మద్దెల విజయ్, సతీష్, రాజేష్ పాల్గొన్నారు.

## సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆధ్వర్యంలో అమరవీరుల సంతాప సభలు



కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 9

భూమికోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన అమరవీరుల సంతాప సభలు ఊరూరా జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా డివిజన్ నాయకులు సాయన్న పిలుపునిచ్చారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధి చిన్నార్ల గూడెం లో అమరవీరుల సంతాప సభ నిర్వహించి అమరవీరుల చిత్రపటాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్ని బలపరుస్తూ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టుల త్యాగాలు మరవద్దని అన్నారు భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలే ప్రాణంగా సిద్ధాంతమే ఊపిరిగా జరిపారని, అమరుల ఆశయాలను శిఖరాలకు ఎత్తిచూపుతూ కుటుంబాల సైతం విడిచిపెట్టి గ్రామస్థాయి నుంచి ప్రపంచ ప్రజల ఐక్యత కోసం పోరాడి అమరులైన వారికి మనం చేసే పోరాటాలె నిజమైన నివాళులు అని అమరుల బాటలో నడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామ శెట్టి లక్ష్మి కన్నయ్య రామలక్ష్మి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## కట్టెకోలకు రవీంద్ర భారతిలో ఘన సత్కారం

- అభినందించిన భారత కల్చరల్ అకాడమీ
- ప్రశంసించిన తెలుగు టెలివిజన్ రచయితల సంఘం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్యకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో శనివారం ఘన సత్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో ప్రజా కవి కాళోజి కవితల పోటీ సందర్భంగా ప్రముఖ కవయిత్రి ఎస్ రత్నలక్ష్మి నిర్వహణలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కట్టెకోల పాల్గొని 'యుద్ధం ప్రశ్నార్థకం' శీర్షికన రచన చేసిన కవితను ఆలపించారు. ప్రపంచ దేశాలలో జరుగుతున్న యుద్ధాల అమానవీయ చర్యలను ఉదాహరిస్తూ ప్రజలను ఆలోచింపచేసే విధంగా రచన చేశారని పలువురు అభినందించారు. కవి సమ్మేళనం అనంతరం భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్ కుమార్, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం అధ్యక్షులు ఇనుముల ప్రేమ్ రాజు, నిర్వహణ కార్యదర్శి, శ్రీ మౌనశ్రీ మల్లిక్ చైర్మన్ సాధనాల వెంకటస్వామి నాయుడు, హైకోర్టు న్యాయవాది ఫణిందర్ రావు, రఘునందన్ రావు తదితరులు కట్టెకోలను మెమెంటోతో ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరసయ్యను భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం నిర్వాహకులు అభినందించారు.

# అట్టహాసంగా ముగిసిన హవేలీ మార్క్సిస్ట్ మహాసభ



**ఖమ్మం టౌన్, కెరటం కెరటం న్యూస్**

ఖానాపూర్ హవేలీ 8వ మండల మహాసభ సందర్భంగా 2005లో మణుగూరులో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాద ంలో మరణించిన ఆరుగురు అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతిరి సుదర్శన్ రావు ఆవిష్కరించారు. అనంతరం స్తూపం వద్ద పార్టీ జెండాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటిసరళ ఆవిష్కరించా రు. అక్కడి నుండి ప్రదర్శనతో టేకులపల్లి గ్రామంలో జరిగిన మహాసభ ప్రాంగణానికి మహాసభ ప్రారంభ సూచకక పార్టీ జెండాని సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య ఆవిష్కరి ంచారు. అనంతరంఅమర పోయిన శివరాం ప్రసాద్ నగర్ లో జరిగింది. ప్రారంభ సభకు అధ్యక్ష వర్గంగా అమరబోయిన అంజని జట్ల ఆనందరావు కొంగరి నవీన్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సభలోసిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడు తూ... దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక నల్లధనం మొత్తం బయటికి తీస్తానని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు జండన్ ఖాతా ద్వారా ఎకౌంట్లో వేస్తానన్నాడు రెండో సారి అధికారంలోకి వచ్చాక



నల్లధనం వెలికితీయ పోక దేశ సంపదను దోచుకున్న బడా పెట్టుబడిదారులకు కాపాడే ప్రయత్నం చేశాడు మతం పేరుతో కల్లోలాలు సృష్టించి దేశంలో హిందూ మతోన్మాదాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేస్తుంది అన్నారు. మూడోసారి జరిగిన ఎన్నికల్లో అయోధ్యలో రామ్ మందిరం అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తిరస్కరించి అక్కడ బిజెపి అభ్యర్థిని ఓడించ డం జరిగింది అన్నారు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గారెంటీలు అమలు చేస్తానని వాగ్దానం చేసింది కానీ చేసిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిగా అమలు చేయడంలో విఫలమైంది కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదు కులగర ణ పేరుతో ప్రజల సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. అనంతరం కార్యదర్శి నివేదికను పార్టీ మండ ల కార్యదర్శి దొంగల తిరుపతరావు ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు య శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య ఎర్ర శ్రీనివా సరావు రాళ్లపల్లి కృష్ణ బండారు రమేష్ పారుపల్లి ఝాన్సీ, నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్, స్థానిక నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నూతన కమిటీని 20 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా దొంగల తిరుపతిరావుని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో త్వరలో జరగబోయే డివిజన్ మహాసభకు 56 మంది ప్రతినిధులను ఎంపిక చేయడం జరిగింది.

# ప్రాణాంతకంగా మారిన కాటాయిగూడెం ఇరుకు వంతెన

- ఇరుకువంతెన వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు
- ఇప్పటికే అనేకమంది మరణించిన ఘటనలు
- రెండు ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయ లోపంతో పెద్ద వంతెనకు దొరకని మోక్షం

**కెరటం న్యూస్ ప్రతినిధి నవంబర్ 9 :** దుమ్ముగూడెం మండల పరిధి లక్ష్మీనగరం టు లక్ష్మీపురం ప్రధాన రహదారికి కాటాయిగూడెం మహాదేవపురం గ్రామాల మధ్య గల తాళి పేరు ప్రాజెక్టు ఎడమ ప్రధాన పై నిర్మించిన ఇరుకు వంతెన ప్రయాణికులకు వాహనదారుకులు ప్రాణాంతకంగా మారింది. గత 20 సంవత్సరముల క్రితం ఈ రోడ్డుపై ప్రయాణాలు ఆరోజుల్లో అంతకుమాత్రంగానే కొనసాగేవి ఆ రోజుల్లో తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఎడమ ప్రధాన కాలువ దుమ్ముగూడెం మండలంలో కూడా తీయగా కాటాయిగూడెం మహదేవపురం గ్రామాల మధ్య ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా సాధారణ బ్రిడ్జి చిన్న బ్రిడ్జి తాళి పేరు ప్రాజెక్టు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మించారు. కాలక్రమేనా ఈ రోడ్డుపై వాహన రాకపోకలు విపరీతంగా పెరిగాయి స్థానిక 30, 40 గ్రామాల ప్రజలు వాహన రాకపోకల తో పాటు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి కూడా తెలంగాణ రాష్ట్రానికి ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు భక్తులు యాత్రికలు ప్రజలు ప్రయాణ వాహన రాకపోకలతో గత కొంతకాలం నుండి ఈ ప్రధాన రహదారి రద్దీగా మారింది. దీంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డుని సంవత్సరం క్రితం డబల్ రోడ్డుగా పెంచారు కొత్తగా బీటీ రోడ్డు కూడా వేశారు. కానీ ఈ బ్రిడ్జి మాత్రం పాతకాలం రోడ్డు కోసం వేసిన చిన్న బ్రిడ్జి గానే ఉంది. దీంతో కొత్తగా వెడల్పు చేసిన రోడ్డుపై ప్రయాణాలు సాగిస్తున్న వాహనదారులు రోడ్డంతా పెద్ద రోడ్డు వెడల్పుగానే ఉంటుందని భావిస్తూ వాహనాలను నడుపుతున్న వాహనదారులు ఈ ఇరుకు బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి వేగంగా వాహనాలు నడుపుతూ వచ్చే వాహనదారులు బ్రిడ్జి ఇరుకుగా ఉన్న సంగతిని గమనించలేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సాధారణంగా ఇలాంటి ఇరుకు బ్రిడ్జిలు ఉన్నచోట ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇక్కడ ఇరుకు బ్రిడ్జి ఉన్నదని సంగతి వాహనదారులకు తెలియజేసేందుకు ఈ బ్రిడ్జికి అటువైపు ఇటువైపు ఇరుకు బ్రిడ్జి ఆకారంలో గల సూచికలను బ్రిడ్జికి 30 అడుగుల దూరంలోనే ఏర్పాటు చేస్తారు. దీంతోపాటు రాత్రి వేళల్లో వాహందారులకు ఇరుకు బ్రిడ్జి గురించి త్వరగా అర్థమయ్యేందుకు రేడియం స్టిక్కర్లు గల పోల్స్ ని కూడా ఏర్పాటు చేస్తారు. కానీ ఇక్కడ మాత్రం అధికారులు ఆ ఏర్పాట్లు ఏమీ చేయకపోవడంతో దుమ్ముగూడెం మండల పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఇరుకు బ్రిడ్జి గురించి కొంత తెలిసినప్పటికీ ఇతర ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి ఈ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులకు వాహదారులకు ఈ ఇరుకు బ్రిడ్జి గురించి తెలియక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి

లిఈ ఇరుకు బ్రిడ్జి వద్ద అనేక ప్రమాదాలు జరిగి అనేకమంది మృత్యువాత పడ్డారు లి దుమ్ముగూడెం



మండలం లక్ష్మీ నగర%శీ% టు లక్ష్మీపురం ప్రధాన రహదారిపై కాటాయగూడెం మహదేవపురం గ్రామాల మధ్య తాళి పేరు ఎడమ ప్రధాన పై నిర్మించిన పాతకాలపు చిన్న ఇరుకు బ్రిడ్జి వద్ద ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ఇరుకు బ్రిడ్జి తోపాటు ఈ బ్రిడ్జి గల ప్రాంతంలో ఒకవైపు ఎత్తు ఒక వైపు పల్లపు ప్రాంతంగా ఈ రోడ్డు ఉండడం, ఈ బ్రిడ్జి సమీపంలోని కొంత మలుపు రోడ్డు ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలను గమనించే లోపే వాహనాలు ఇరికి బ్రిడ్జి వద్దకు చేరుకొని ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించలేని పరిస్థితులలో, అతివేగంగా వచ్చే వాహనాలు ఈ ఇరుకు బ్రిడ్జి సమీపంలో అదుపుతప్పి పడిపోవడానికి వంటి సంఘటనలతో ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు అంటే ఈ ఇరుకు బ్రిడ్జి తో ప్రయాణికులకు వస్తున్న ఇబ్బందులు ఏ మేరకు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

**రెండు శాఖల సమన్వయ లోపంతో పెద్ద బ్రిడ్జి నిర్మాణానికి దొరకని మోక్షం**

లక్ష్మీనగరం టు లక్ష్మీపురం ప్రధాన రహదారికి కాటాయిగూడెం మహాదేవపురం గ్రామాల మధ్య తాళి పేరు ఎడమ ప్రధాన కాలువకి గతంలో తాలు పేరు అధికారులే నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మించారు. కాలక్రమమైన ఈ రోడ్డుపై వాహనరావుపాకల రద్దీ బాగా పెరిగి రోడ్డు వెడల్పు కాగా ఈ బ్రిడ్జిని వెడల్పు చేసే కార్యక్రమం మాత్రం తాళి పేరు నీటిపారుదల శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారుల సమన్వయ లోపంతో ఈ బ్రిడ్జి పని వారిది అంటే కాదు వారిదే అని ఒక శాఖ మీద ఒక చెబుతూ పెద్ద బ్రిడ్జి నిర్మించే అంశాన్ని పక్క దోవ పట్టిస్తున్నారు రెండు శాఖల అధికారులు. రోడ్డు వెడల్పు చేసే పనికి పూనుకున్న ఆర్ అండ్ పీ అధికారులు పనిలో పనిగా ఈ బ్రిడ్జి నిర్మాణం కూడా ఆ శాఖ ద్వారానే నిర్మించి ఉంటే బాగుంటుందని తాళి పేరు ప్రాజెక్టు నీటిపారుదల శాఖ అధికారులు చెబుతుండగా ముందుగా ఈ బ్రిడ్జిని తాళి పేరు ప్రాజెక్టు నీటిపారుదల శాఖ నుండి నిర్మించారని మళ్లీ ఇప్పుడు పెద్ద బ్రిడ్జిని కూడా వారే నిర్మించాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులు తమ వాదన వినిపిస్తున్నారు. ఈ రెండు శాఖల సమన్వయం లోపంతో స్థానికులు ఈ రోడ్లపై వాహన రాకపోకలు ప్రయాణాలు సాగించే వాహనదారు ప్రజలు మాత్రం ఇలా అప్పుడప్పుడు ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరగ కొట్టుకొని , హాస్పటల్ పాలై, అప్పుడప్పుడు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఇప్పటికైనా రెండు శాఖల అధికారులు ఈ ఇరుకు వంతెన హంసపై చర్చించుకుని ఏదో ఒక శాఖ ఈ బిజీ నిర్మాణ బాధ్యతలను తమ శాఖ ద్వారా చేపట్టాలని ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నుండి ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయింపు చేయించాలని స్థానిక ప్రజలు ఈ రోడ్డుపై వాహన ప్రయాణ రాకపోకలు సాగించే వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి ఈ ఇరుకు బ్రిడ్జి వద్ద తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.